## ఒక్క అవకాశం ఇవ్వండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 05. (మనం న్యూస్) : రామగుండం పారిశ్రామిక ప్రజలు తమకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారం 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ ఆధ్వర్యంలో 5ఇంక్లైన్ లోని గ్రేస్ గొస్పెల్ చర్చ్, కల్వరి చర్చ్‌లో జరిగిన అరాధన కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ పాల్గొని మాట్లాడారు. రామగుండం అభివృద్ధి కోసం అనేక సార్లు పోరాటం చేసానని అన్నారు. ఎన్నికల ముందు ఈ ప్రాంత శాసన సభ్యుడు ఓపెన్ కాస్ట్ కానివ్వనని చెప్పి గెలిచినంకా ఓపెన్ కాస్ట్ ఏర్పాటు చేసి ఈ ఊరును బొందల గడ్డగా తయారు చేసాడాని ఆరోపించారు. ఈ ఊరు బాగుండాలి,ప్రతి పేద కుటుంబం చిరు నవ్వుతో సంతోషంగా ఉండాలని కోరారు. గత 25సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటిలను ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. ఏసు ప్రభు దివెనలతో, ఆశీర్వాదంతోనన్ను గెలిపించాలని, చేతి గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

## అంతర్గాం, మంచిర్యాల బ్రిడ్జి పూర్తి చేస్తా

- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు




గోదావరిఖని, నవంబర్ 05, (మనం న్యూస్) : తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అంతర్గాం నుంచి మంచిర్యాల వరకు బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేశానని, తనను మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆ బ్రిడ్జి పూర్తి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆదివారం అంతర్గాంలో సోమారపు సత్యనారాయణ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన హయంలో అంతర్గాం గ్రామాన్ని గ్రామపంచా యతీగా, మండల కేంద్రంగా ఏర్పాటు చేశానని అన్నారు. అలాగే త ద్వారా పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇతర ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు ఉపయోగించుకుంటున్నారని తెలి పారు. స్పిన్నింగ్ మిల్ మూతపడడం వల్ల రోడ్డున పడ్డ వారందరికీ 10 గుంటల భూమి తప్పకుండా నేను గెలిచాక ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పెయింటర్స్ అసోసిషన్ అధ్యక్షుడు కెపి రాజు ఆధ్వర్యంలో పెయింటింగ్ కార్మికులు సోమారపుకి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాడ నారాయణరెడ్డి, బోడకుంట సుభాష్, ధరణి సంజీవ్, నిరోషా, లక్ష్మి, సత్య, రాజశేఖర్, శ్రీకాంత్, చంద్రయ్య, భూమేష్, మొగిలి, ముజ్జు శ్రీనివాస్, రాము, పిడుగు కృష్ణ, వడ్లూరి రవి, వీరన్న, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, వీరేశం, సునిల్, సురెందరు, అరవిందు, కిషోర్, సురేష్, రాకేష్ వాసు, కృప, శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో రాణీరుద్రమ ప్రచారం



సిరిసిల్ల, నవంబర్ 05, (మనం న్యూస్): సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణీ రుద్రమ పట్టణం లోని సుందరయ్య నగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తూ మహిళలను, యువకులను ఆప్యాయత గా పలుకరిస్తూ బీజేపీని గెలిపించాలని కోరారు. మహిళగా మీ బాధలు తనకు తెలుసు అని వారితో ముచ్చటిస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు. అక్కడే వున్న యువకులతో భారత్ మాతాకీ జై అని అనిపించారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆమె వెంట నడిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, రెడ్డెబోయిన గోపి, అడిపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ గెలుపునకు విశ్రాంత ఉద్యోగులు ప్రచారం



కరీంనగర్, నవంబర్ 05, (మనం న్యూస్) : కరీంనగర్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కి మద్దతుగా బిజెపి విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ లాల మురళి ఆధ్వర్యంలో ఎస్ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ఉదయం వాకర్సును కలిశారు. విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను చిన్న చూపు చూస్తూ ఉన్న సౌకర్యాలు తీసివేస్తూ ఎన్నికలు వచ్చే వరకు అనేక వాగ్దానం చేస్తున్న విషయాన్ని తెలిపారు. ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన బండి సంజయ్ కుమార్ కి మద్దతు తెలుపుతూ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వాకర్స్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు మాధవరెడ్డి, సెల్ జాయింట్ కన్వీనర్ రాగి సత్యనారాయణ, రౌన్ టా లకేశవరెడ్డి, వై రామచంద్రారెడ్డి, పెన్షనర్లు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతాం.. గోసపడుతాం

- రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 05, (మనం న్యూస్): కాంగ్రెస్ ను నమ్మితే మోసపోతాం. గోసపడతాం. అని రామగుండం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీలో చేరిక కార్యక్రమానికి రామగుండంఅభ్యర్థి కోరుకంటి చందర్,ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, కౌశిక హరి పాల్గొన్నారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 55 ఎళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం అగమైయుందని అన్నారు. కేసీఆర్ తెలంగాణ



రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా తర్వాత పేదల ప్రజల బతుకులు మారయన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజల ఋణం తీర్చుకోవడానికి ఈ ప్రాంతంలో కేసీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల తీసుకువచ్చమన్నారు. మహిళలు అంతా తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ద తీసుకోవాలన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ది చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపొందిచారని తెలిపారు. మంచి చేసే ప్రభుత్వానికి,మంచి చేసే నాయకులకు మద్దతుగా నిలువాలని, కారు గుర్తుకు ఓటు వేసి దివించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు జక్కుల తిరుపతి,సింహచలం రత్నకర్, మెహిద్ సన్నీ, పల్లె శ్రీనివాస్ యాదవ్, ప్రభంజన్ రెడ్డి, రాగం శ్రీనివాస్, రాజమణి, శాంతలక్ష్మి, స్వప్న, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థిని శ్రీహితకు మరో అరుదైన అవకాశం

- జపాన్ సకూర అంతర్జాతీయ వైజ్ఞానిక కార్యక్రమంలో దక్కిన చోటు

కరీంనగర్, నవంబర్ 05, (మనం న్యూస్): 8వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తాచాటి జిల్లా పేరును ఇనుమడింపజేసిన జిల్లా విద్యార్థినికి మరో అరుదైన అవకాశం లభించింది. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంకు చెందిన అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల పూర్వ విద్యార్థిని వి.శ్రీహిత నవంబర్ 5 నుండి 11వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'సకూర' కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖ నుండి అందిన ఆహ్వానం మేరకు శనివారం రాత్రి జపాన్ రాజధాని టోక్యోకు బయలుదేరి వెళ్లినట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. రెండేళ్ల కిందట నిర్వహించిన 8వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శనా పోటీలలో జిల్లా నుండి పాల్గొని ఈ విద్యార్థిని తమ




ప్రతిభతో రాణించి కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం నుండి అవార్డును అందుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.అలాగే గతంలో బెంగళూరు లో నిర్వహించిన దక్షిణ భారత రాష్ట్రాల వైజ్ఞానిక కార్యక్రమంలో తాను రూపొందించిన 'పెడల్ పవర్డ్ మల్టీ పర్పస్ మెషీన్'(బహుళ ప్రయోజనకర బై సైకిల్) గురించి చక్కగా వివరించి ఎన్.ఐ.ఎఫ్,ఇస్రో ఉన్నత అధికారుల చేతుల మీదుగా ల్యాప్ టాప్ బహుమతిగా నందుకున్నట్టు తెలిపారు. మన దేశం నలుమూలల నుండి 8వ,9వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డ్స్ మనక్ పోటీలలో విజేతలైన 53 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా మన రాష్ట్రం నుండి ఆరుగురు విద్యార్థులున్నారు. జపాన్‌కు జిల్లా నుండి గతంలో ఇదే పాఠశాల నుండి ఐదేళ్ల కిందట బి. శ్రేయాన్సు ఎంపిక కాగా ఇప్పుడు శ్రీహిత ఎంపిక పట్ల విద్యార్థినిని, ప్రోత్సహించిన గైడ్ టీచర్ ను డి.ఇ.ఓ సిహెచ్.వి.ఎస్ జనార్దన్ రావు,జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ మేరకు ఆదివారం నాడు వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు. పాఠశాల స్థాయి ప్రదర్శన నుంచి చైనా,సైప్రస్,ఉజెబికిస్తాన్,తజెబికిస్తాన్, తురికెమెనిస్తాన్ లాంటి దేశాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ స్థాయి వైజ్ఞానిక కార్యక్రమంలో పాల్గొనే అరుదైన అవకాశం మన దేశంలోని గ్రామీణ ప్రాంతంకు చెందిన పాఠశాల విద్యార్థినికి దక్కడం పట్ల అటు విద్యార్థిలోకంలో హర్షం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.

# ప్రభుత్వం ప్రజల పక్షాన ఉండాలి

- హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, నవంబర్ 05, (మనం న్యూస్): ప్రజల చేత ఎందుకో పడ్డ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉండాలని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఆదివారం, ఓగులాపుర్, గునుకులపల్లి, ముదిమాణిక్యం, రామంఛ, చిన్న ముల్కనూర్, గ్రామాలలో పొన్నం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలియ తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే హామీలను, ఆరు గ్యారెంటీ కార్డు పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రికి సహితంగా ఉండే ఎమ్మెల్యే తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయక పోవడం ఎమ్మెల్యే వైఫల్యం అని అన్నారు. ఎంపి గా గెలిపిస్తే పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడానన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుస్నాబాద్ పేరును అసెంబ్లీలో మారుమోగించేలా చేస్తానని హామీ ఇచ్చారు ఈ, చిగురుమామిడి మండల పరిధిలోని ఓగులాపూర్ గ్రామ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒగ్గులాపూర్ గ్రామ ప్రజల మధ్యన ఉండి ఇక్కడి అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా చేపిస్తానని హామీ ఇచ్చారు ప్రజా ఆశీర్వాదం ఉంటే ఎమ్మెల్యే కాకుండా మంత్రిగా వచ్చి మీ రుణం తీర్చుకుంటారని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం, ప్రాజెక్టుల పేరుల మీద గ్రామ ప్రజలను విస్మరించందని ప్రజల అభిప్రాయాఅనుకూలంగా నడుచుకోలేదని వెల్లడించారు కాంగ్రెస్ హాయంలోనే ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు పార్టీల నాయకులు పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు గురుకు




లపల్లి గ్రామంలో ఏకలవ్య సంఘం నాయకులు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో పొన్నం కండువా కప్పి ఆహ్వానించారు కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటు,, డిసిసి ప్రధాన కార్యదర్శిలు చిట్టుమల రవీందర్,, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, హుస్నాబాద్ ప్రెసిడెంట్ వర్గంటి భారతీదేవి,, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు పోలు సప్న, వైస్ ప్రెసిడెంట్ లావణ్య, కాంగ్రెస్ గ్రామ శాఖలఅధ్యక్షులు,, ఎలవందుల లక్ష్మణ్, కుప్పద్దీన్,, చింతపూల నరేందర్, పూదరి వేణు,, మండల సెల్ మండల అధ్యక్షులు షాపూర్ దిన్,, ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు కొరివి, మేకల పరశురాములు, అరుణ్ కుమార్ యువజన కాంగ్రెస్ రెడ్డి యాదగిరి, శివకుమార్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ ఎల్ఎస్‌యుఐ, తదితరులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల సేవలు చిరస్మరణీయం



వేములవాడ, నవంబర్ 05, (మనం న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపి, పిఎంపి సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. ఆదివారం రాజన్న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి ఆర్ఎంపి, పిఎంపిల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డిలతో కలిసి చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో వీరి సేవలు చిరస్మరణీయమన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ని గెలిపించి మూడోసారి అధికారంలోకి తెచ్చిన వెంటనే సంఘం సభ్యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు చల్మెడలక్ష్మీనరసింహారావుఘనంగా సన్మానించారు.

## బిఆర్ఎస్ అభ్యర్థికి మద్ధతుగా రాజన్న ఆలయ ఉద్యోగుల సోషల్ మీడియా ప్రచారం

వేములవాడ, నవంబర్ 05, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావును గెలిపించాలని కోరుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పని చేసే కొందరు ఉద్యోగులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఆలయంలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రభుత్వ, కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ వాట్సప్, ఫేస్ బుక్ ఐడిలలో చల్మెడ ప్రచార ఫోటోలను షేర్ చేస్తూ ఆయనకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో,ఎవరు ఓడిపోతారో కనీస అవగాహన లేకుండా అధికార పార్టీ అభ్యర్థికి ప్రచారం చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేస్తున్న ఆలయ ఉద్యోగులపై జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పై అభిమానంతో సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఓ ఆలయ ఉద్యోగిని దేవాదాయ శాఖ అధికారులు వేరే చోటికి బదిలీ చేసిన విషయం అందరికి తెలిసిందే. ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థులపై వాట్సప్ స్టేటస్, గ్రూప్స్,ఫేస్ బుక్ ఐడిలతో పాటు ఇతర సామాజిక మాధ్యమంలో ప్రచారం నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనిఎన్నికలఅధికారులకుజిల్లాకలెక్టర్ఆదేశాలుజారీచేసినట్లుతెలిసింది.

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 6016 పెన్షన్ పెంపు
- బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05, (మనం న్యూస్) :వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే 6016 పెన్షన్ ఇస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రజల మనస్సు నిండ, కడుపునిండా వచ్చే నవ్వులే రాష్ట్ర ముఖ్యమంత్రికి దీవెనలని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసిన వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయిన విదివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని, వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండ, సగౌరవంతో బ్రతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని 4016 వికలాంగుల పింఛన్ అందిస్తుందని వెల్లడించారు. గంగులకు ఓటు వేస్తే సీఎం కేసీఆర్ కు వేసినట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు

## అభివృద్ధిని చూసి ఓటేయండి

- పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి
- రెడ్డి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల



కరీంనగర్, నవంబర్ 05, (మనం న్యూస్): అభివృద్ధిని చూసి ఓటేయాలని, పనిచేసే ప్రభుత్వాన్ని దీవించాలని అందుబాటులో ఉండి సేవ చేస్తానని కరీంనగర్, బిఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం భగత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అభ్యర్థి గంగలో కమలాకర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తనను మరోసారి కరీంనగర్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని గతంలో మూడు సార్లు తనకు అవకాశమిస్తే కరీంనగర్ ను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈ సారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు తోటరాములు ఆకుల నర్మదా నర్సయ్య, కోల సంపత్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు అధ్యక్షుడు సంధి అనంతరెడ్డి జలపతి రెడ్డి విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి కనుక రెడ్డి కృష్ణారెడ్డి, రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి బారీ చేరికలు

- జీవి రామకృష్ణారావు సమక్షంలో



మానకొండూరు, నవంబర్ 05, (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు సమక్షంలో ఆదివారంమానకొండూర్ మండల ఆర్ఎంపి, పిఎంపి అసోసి యేషన్ అధ్యక్షులు, మాజీ అన్నారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేడి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, మానకొండూర్ మండల ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి అరుకాల సంజీవరెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొంపల్లి రవితో పాటు మానకొండూరు మండలానికి చెందిన వివిధ పార్టీల 30 మంది యువకులు బీఆర్ ఎస్ ప్రభుత్వం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలని చూసి బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.

# మంచిర్యాలలో చతుర్ముఖ పోటీ

- అభ్యర్థుల ఖరారుతో జోరందుకున్న ప్రచారం






మంచిర్యాల, నవంబర్ 5, (మనం న్యూస్): మంచిర్యాల నియోజక వర్గంలో చతుర్ముఖ పోటీ నెలకొననుంది. నాలుగు ప్రధాన పార్టీల అభ్యర్థుల పేర్లు ఖ రారవడంతో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గడప గడపకు ప్రచారం, ఇతర చిన్న చిన్న ప్రచారాలు, సమావేశాలతో నేటివరకు సాగుతున్న ప్రచారం ఇకనుంచి పెద్ద నాయకులను రప్పించి బహిరంగ సభల ద్వారా ప్రచారానికి స్కెచ్‌లు సిద్ధం చెస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో బిఆర్ఎ స్ పార్టీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, కాంగ్రెస్, పార్టీ నుంచి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బిజెపి పార్టీ తన అభ్యర్థిగా రఘు నాథ్ ఎరవెల్లి, బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట శ్రీని వాస్‌లు పోటీ చేయబోతున్నారు. బారసా గత పదేళ్ళలో చేసిన అభివృద్ధి, ఇకముందు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలముందు పెడుతోంది. ఇక కాం గ్రెస్ తన మేనిఫెస్టో లోని 6 గ్యారంటీ పథకాల స్కీంలతో, తెలంగాణా ఇచ్చిన పార్టీ గా ప్రచారం తో దూసుకుపోతోంది. ఇక బిజెపి పార్టీ తమ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నుదులు, అమలు చేస్తున్న కెనడా ప్రభుత్వ ప థ కాలను వివరిస్తూ ఓటరు వద్దకు వెళ్లి ఆ పార్టీ నాయకులు ఒక్క అవ కాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇక, బిఎస్పి పార్టీ అబ్యార్థి కూడా తమ మేనిఫెస్తోతో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏ మిటంటే ఇన్నాలు ఈ నియోజక వర్గం లో వినిపించిన బిసి నినాదం ప నిచేస్తుందా, లేక పార్టీ గుర్తు మాత్రమే ఓట్లను కురిపించి గెలుపు బాటవై పు.

తీసుకెలుతుందా చూడాలి మరి. ఇక హిళలు, యువతీ,యువకులు, సింగరేణి కార్మికులు ఎటువైపు మొగ్గ చూపుతారో ఈ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తారో తేలనుంది.

## రామగుండం ఎమ్మెల్యే బరిలో ముదిరాజ్ యువకుడు



గోదావరిఖని, నవంబర్ 5, (మనం న్యూస్): సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ నుండు గోదావరిఖనికి చెందిన ముదిరాజ్ యువకుడు శీలం శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు.ఆదివారం హైదరాబాదులో జరిగిన భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్ శీలం శ్రీనివాస్ కు బి ఫామ్ అందజేశారు. యువకుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడడం ఈ ప్రాంతంలో చర్చ నియాంసమైంది.

## కాంగ్రెస్ గెలుపుకై ప్రతి కార్యకర్త శాయశక్తుల శ్రమించాలి



బోధన్, నవంబర్ 05, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ లోని ప్రతీ కార్యకర్త ఎన్నికలలో దృఢ సంకల్పంతో, చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి గంగశంకర్ అన్నారు. ఆదివారం బోధన్, సాలూరా మండలాల బూత్ స్థాయి కమిటీల సన్నాహక సమావేశం నిర్వహించారు.ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పై ఎత్తులు వేయాలని కార్యకర్తలకు సూచించారు.ఎన్నికల వరకు క్షేత్రస్థాయిలో నిర్విరామంగా పనిచేయాలని అన్నారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలతో సహా ఇతర హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.ఈనెల 30న జరగనున్న ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రచార కార్యక్రమాలను, సమావేశాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ మండల అధ్యక్షులు నాగేశ్వర రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,సాలూరా మండల అధ్యక్షులు రవి,అల్లే రమేష్, మాజీ జెడ్పీటీసీ శారదా శంకర్, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంటే రాజు, సాలూరా చిద్రపు అశోక్, బోధన్ ఎన్ఎస్ యూఐ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ మైనారిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు సంపూర్ణ మద్దతు

- శాత్రాజుపల్లి మాల సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మాణం

వేములవాడ, నవంబర్ 5, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలో విలీనమైన శాత్రాజుపల్లి గ్రామ మాల సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం మాల సంక్షేమ సంఘం నాయకులు మూలే మునీందర్ అధ్యక్షతన సమావేశమై సభ్యులందరు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీనర్గాల ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి ఆది శ్రీనివాస్‌ను ఈ సారి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే మంచి నాయకుడు ఆది శ్రీనివాస్ అని కొనియాడారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన,డబ్బులు పంచిన కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మూలే మునేందర్, చెర్ల రమేష్, పాశం రాజరత్నం, పాశం కిషన్, తంపుల దేవేందర్, తంపుల అంజయ్య, కిషోర్ మూలే,రాగుల రమేష్, దేవ మల్లేశం,చేర్ల సుధీర్, చెర్ల బాలచందర్, రాగుల చంద్రశేఖర్, తంపుల శంకరయ్య, మూలే పెద్ద దేవయ్య, తంపుల పుల్లయ్య, దేవ స్వామి, పాశం విట్టల్, ఎడ్ల రాజేశం ఎడ్ల చంద్రయ్య,తంపుల సాయి, పాశం ప్రదీప్, పాశం ప్రణయ్, పాశం ప్రశాంత్, చేర్ల వినీత్, మూలే అజయ్, పాశం ప్రవీణ్, పాశం బన్నీ (ప్రవీణ్) తదితరులు పాల్గొన్నారు.

## బజ్జీలు, పూరీలు వేసి...

- మారుపాకలో ఆది శ్రీనివాస్ ప్రచారం



వేములవాడ, నవంబర్ 5, (మనం న్యూస్): వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నంది విగ్రహం వద్ద ఉన్న ఓ హోటల్‌లో బజ్జీలు, పూరీలు వేసి ఓట్లు అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం రాగానే పేద ప్రజలకు మంచి జరుగుతుందన్నారు.ప్రజలందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే వేములవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, ఓబిసి మాజీ జిల్లా అధ్యక్షులు మొడిగె చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పేదలకు భరోసా

- ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మన్ కుమార్



వెల్గటూర్, నవంబర్ 5, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని,తెలంగాణ లో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఎండ పల్లి మండలంలోని రాజారాం పల్లి, గుళ్ళకోట గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారంలో భాగంగా మండల అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,నాయకులు ఎండీ బషీర్, జాడి రాజేశం లతో కలసి ఎన్నికల ప్రచారానికి రాజారాం పల్లికి రాగా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆనంతరం గడప గడపకు ప్రచారాన్ని నిర్వచించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని అభివృద్ధి పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ధర్మపురి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, నాయకులు ఎండి బషీర్, ధర్మపురి యువజన విభాగం అధికార ప్రతినిధి గాజుల విజయ్,నాయకులు గేల్లు శ్రీనివాస్,సామిశెట్టి రమేష్, యూత్ అధ్యక్షడు పూదరి రమేష్, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి బిఆర్ఎస్‌ను సాగనంపి.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

- చెన్నూర్ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి



మందమర్రి, నవంబర్ 5, (మనం న్యూస్): అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించాలని మాజీ ఎంపి, చెన్నూర్ నియోజక వర్గం అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి ప్రజలను కోరారు. ఆదివారం మందమర్రి విద్యా నగర్ లో జరిగిన ఆత్మీయ సభలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్రము కోసం ఎందరో బలిదానం చేసుకున్నారని, ఈ రాష్ట్రము కలవ కుంట్ల కుటుంబం చేతిలో బడీ అయిపోయిందని అన్నారు. నిధులు, నియామకాలు, నీళ్ళ కోసం నాటి ఆంధ్రపాలకుల నుంచి తెలంగాణా విముక్తి కోసం కొట్లాడామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రము ను ఇచ్చిన సోనియా గాంధీని మర్చి పోవడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ పై లేనిపోని విమర్శలు బారాసా నాయకులూ చేస్తున్నారని, ఈ ప్రభుత్వానికి చరమ గీతం పడవలసిన తరుణం ఆసన్న మైనదని అన్నారు. చెన్నూర్ నియోజవర్గంలో ప్రజలు ఈ రాక్షస పాలన నుంచి విముక్తి కోసం తనను తిరిగి పిలిచారని వారి అభీష్టం మేరకు తానూ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరి చెన్నూర్ నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. బారసా పాలనా అంతా అవినీతి మాయం, స్వేచ లేదు, హక్కులు లేవు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదని లక్షల కోట్లు అని, ఇది ప్రజల సొమ్ము కాదా అని అన్నారు, ఎన్నికలు వచ్చినప్పుడల్లా కల్ల బొల్లి మాయ మాటలు చెప్పి కే.సి.ఆర్. ఎన్నికలలో గెలుస్తున్నాడని, ఈ సారి ఆ మాయ మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మటం లేదని అన్నారు. దళిత బంధు,ధరణి ,ఇంకా ఇతర ఆని కూడా అవినీతి పేరుకు పాయియిందని అన్నారు. ఈ నియోజక వర్గం బారాసా నాయకుడు చెప్పే మాటలు నమ్మి మోస పోవద్దని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని . ఆరు గ్యారంటీ పథకాలు పొందాలని కోరారు. ఒక ముఖ్య నాయకుడు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార వాహనాన్ని ఈ సంధర్భంగా వివేక్ ప్రారంభించారు ఈ సభలో సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలోలో 300 మంది చేరారు వివేక్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. పార్టీ కోసం కష్టపడుతున్న సుదర్శన్‌ను వివేక్ అభినందించారు. ఈ సభలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, అడ్వకేట్ కే.వి.ప్రతాప్, పి.సి.కమిటీ సభుడు ముజాహిద్ జిల్లా ఆధ్యక్షుడు అఫీజ్, వైస్ ప్రెసిడెంట్, పాషా, ఉపేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజని, సొతుకు రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, ఆలం శంకేర్, కనకయ్య, మాయ లింగయ్య, ఆవుల సాయి కృష్ణ, కంచర్ల సంజీవ్, బి.వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు... భారీ చేరికలు



తిమ్మాపూర్, నవంబర్ 5, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కవ్వంపల్లికి గ్రామ గ్రామాన మహిళలు, ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ మళ్లీ ఎన్నికలు వచ్చాయి అందరూ మంచిగా ఆలోచన చేయాలి, గడిచిన పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అమలు చేయలేదని, ప్రజలను మోసం చేసిందని విమర్శలు గుప్పిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

**కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు, యువకులు..**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్, ఇల్లంతకుంట మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అయినా మహాత్మనగర్ 9వ వార్డ్ సభ్యులు, తెలంగాణ ఉద్యమ కారులు రాచపల్లి సరిత దుర్గా ప్రసాద్, వల్లంపట్ల ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులు, పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గవ్వ రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, ఐతమ్ మహేష్ తో పాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్య కర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే పోలీసుల లక్ష్యం

- అదనపు ఎస్పీ చంద్రయ్య



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 5, (మనం న్యూస్): ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని రాజన్న సిరిసిల్ల అదనపు ఎస్పీ చంద్రయ్య స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి సుభాష్ నగర్, నెహ్రూ నగర్, కొత్త బస్టాండ్, గాంధీ నగర్,గోపాల్ నగర్ చౌరస్తా, శివ నగర్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు బిఎస్ఎఫ్ బలగాలు మరియు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. మఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లాలో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించనున్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని అన్నారు. సాయుద బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని ఆయన అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో టౌన్ సి.ఐ ఉపేందర్, ఎస్సైలు లు ప్రేమనందం, రాజు, బిఎస్ఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మన్యంపల్లి యువకులు



తిమ్మాపూర్, నవంబర్ 5, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామ ఉప-సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు, యువకులు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు సమక్షంలో పార్టీ లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన నాయకులు, యువకులు మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షి తులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మన్యంపల్లి ఉప-సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు ఎలుక ఆంజనేయులు, భేతి శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, కిరణ్, సదయ్య, వేణు కుమార్ తో పాటు లప్లీ యూత్ అధ్యక్షులు,సభ్యులు అయినా కొలిపాక మధుసూధన్, కొలిపాక అనీల్, కొలిపాక సంపత్, కొలిపాక చిరంజీవి, కొలిపాక సంతోష్, కొలిపాక శశికాంత్, కొలిపాక తిరుపతి, కొలిపాక రాజు, కొలిపాక రాజు, దామ రాజు,కొలిపాక క్రిష్ణ, కొలిపాక కుమార్,బీనపల్లి శ్రీనివాస్, కొలిపాక మణిశంకర్, బీనపల్లి మహేష్, కొలిపాక మహేష్, కొలిపాక అనీల్, బీనపల్లి మహేష్, మార్క నవీన్, బీనపల్లి స్వామీ, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేలా కృషి చేస్తా

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు



వేములవాడ, నవంబర్, 5, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం, డబుల్ బెడు రూమ్ ఇండ్లు కేటాయింపు జరిగేలా కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు హామీ ఇచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హల్ లో 16,18 వార్డు ప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజులతో కలిసి చల్మెడ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, ప్రజల శ్రేయస్సు కోరి దేశంలోనే ఎక్కడలేని విధంగా ఆసరా పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్లు, గృహలక్ష్మీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.అందుకే రాబోయే రోజుల్లో సంక్షేమ ఫలాలు సంక్రమంగా అందాలంటే మళ్ళీ ఒకసారి కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు.పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని,అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న తనను ఒక్కసారి గెలిపిస్తే వేములవాడ పట్టణాన్ని, దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు కొండ శ్రీలత, కొండ పావని- నరసయ్య, మారం కుమార్, సిరిగిరి చందు, యాచమనేని శ్రీనివాస రావు, నిమ్మశెట్టి విజయ్, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, నాయకులు కొండ కనకయ్య, గొప్పు బాలరాజు, గజ్జెల రమేష్ , ముద్రకోల వెంకటేశం, గూడూరి మధు, హైమద్ పాషా, బాబు, మహమ్మద్ అక్రమ్, సంజీవ్, కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్‌ల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

ఇల్లందకుంట, నవంబర్ 5, (మనం న్యూస్): మండలంలోని లక్ష్మాజి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండి మల్లయ్య ఫ్యాక్స్ డైరెక్టర్ కేటిక తిరుపతిరెడ్డి అంతం మల్లారెడ్డి ఉప్పుల శంకర్ రెడ్డిలతో పాటు 100 మంది బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం సారంగపాణి, నాయకులు సంపత్, రామకృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి దారిన వచ్చిన వాడిని కాదు.. ప్రజలు ఓట్లేస్తే గెలిచిన నాయకుడిని

- కౌశిక్ రెడ్డి వైఖరి నచ్చకనే పార్టీని వీడాను
- జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు శ్రీరామ్ శ్యామ్



జమ్మికుంట రూరల్, నవంబర్ 05, (మనం న్యూస్): తాను దొడ్డి దారిన వచ్చిన నాయకుడిని కాదని, ప్రజలు ఓట్లేసి గెలిపించిన నాయకుడినని జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వైఖరి నచ్చకనే బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరానని శ్రీరామ్ శ్యామ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి జేఏసీ లో పనిచేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోలీసులతో లాఠీ దెబ్బలు తిని శిక్ష అనుభవించిన ఉద్యమకారుడునీ నేను అని శ్యాం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొరకు ఎన్నో సంవత్సరాలు కష్టపడి పని చేశానని కేవలం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వైఖరికి నిరసనగా పార్టీలో ఉండలేక బయటకు వచ్చి ఉద్యమ సమయంలో మమ్మల్ని ఆదుకున్న మా అన్న ఈటల రాజేందర్ దగ్గరకు వెళ్లానని, తనను విమర్శించే ముందు ఎదుటి వారు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. డబ్బులకు అమ్ముడు పోయింది ఎవరో ప్రజలకు తెలుసు అని నేను ప్రజలు ఓట్లేస్తే గెలిచిన వ్యక్తిని అంతేకానీ దొడ్డి దారిన పదవి తెచ్చుకోలేదని ఆయన అన్నారు. ఈటల రాజేందర్ దగ్గర కోటి రూపాయలు తీసుకొని పోయినట్లు నాపై దుష్ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ నేను డబ్బులు తీసుకున్నట్లు 24 గంటల లోపు నిరూపించాలని లేదంటే నియోజకవర్గంలోని ఏ గుడిలోనైనా సరే తడి బట్టలతో ప్రమాణం చేయాలని ఆయన అన్నారు. తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని 24 గంటల లోపు నిజం నిరూపించాలని లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి నిన్నటి వరకు నేను వెంట తిరిగినప్పుడు మంచి వాడిని ఈరోజు ఆత్మను చంపుకోలేక అక్కడ ఉండలేక పార్టీని విడిచి బిజెపిలోకి వస్తే నన్ను చీపుర్లతో కొట్టమని చెప్పే నాయకుడి మాటలు ఒక్కసారి మీరు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమకారులుగా మేము పనిచేశామని ఈరోజు ఉద్యమకారులకు విలువ లేకుండా ఉద్యమ ద్రోహులు పనిచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మండల అధ్యక్షుడు సంపల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన శ్రీధర్‌బాబు



మంథని, నవంబర్ 05, (మనం న్యూస్): మంథని మండలంలో నిరచ్చపల్లి, దుబ్బపల్లి, ఎక్లాస్‌పూర్, నాగారం, ధర్మారం, వెంకటాపూర్, మల్లారం గ్రామాలకు చెందిన 500 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏఐసీసీ కార్యదర్శి,కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో చైర్మన్, దుద్దిళ్ళ శ్రీ. దర్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా వారికి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు స్పష్టంగా వివరించి భరోసా ఇవ్వాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు, నాయకులు ముందుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణలోని ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు

- మంథనిలో కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల చేరికలో మాజీ మంత్రి,మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



ముత్తారం, నవంబర్ 05, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలంలోని సీతంపేట సర్పంచ్ పులిపాక నాగేష్,వైఎస్ఆర్సీపీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ మామిడి వినోద్,మంథని మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పూదరి సర్వేష్‌గౌడ్‌తో సహా 100 మంది,ముత్తారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాసు రమేష్,బిఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని నవంబర్ 30 తారీఖున జరిగే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం, దొడ్డ బాలాజీ, తొట్ల తిరుపతియాదవ్, నాగినేని జగన్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మంథని, నవంబర్ 05, (మనం న్యూస్): మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలియజేయాలన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు వచ్చే ఎలక్షన్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్ కనవేన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## చిన్నఓదాలలో ఇంటింటా బిఆర్ఎస్ ప్రచారం



మంథని, నవంబర్ 05, (మనం న్యూస్): మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ కార్యకర్తలు, మండల నాయకులు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్‌ను గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ నాయకులు ప్రచారం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేసిన హామీలనీన నెరవేరుస్తారని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తగరం సుమలత శంకర్‌లాల్, సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు, గ్రామశాఖ అధ్యక్షులు చిన్న మొతుకు సమ్మయ్య, వార్డు సభ్యులు వేముల రాజేందర్, భాష వేణి, సుగుణ మల్లేష్, సీనియర్ నాయకులు చిపిరిశెట్టి సమ్మయ్య, వేముల లక్ష్మయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

- పుట్ట మధు వెంటనే మండల నాయకులు ఎంపీపీ జక్కుల ముత్తయ్య,జెడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్



ముత్తారం, నవంబర్ 05, (మనం న్యూస్): మంథనిలో ముఖ్యమంత్రి పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య,జెడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని వేంకటలక్ష్మి గార్డెన్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7 మంగళవారం మంథనిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రజలను మహిళలను అధిక సంఖ్యలో తరలించాలని కోరారు. మదన్న వెంటే మండల నాయకులు ప్రలోబాలకు తలోగ్గేది లేదు. ఎంపిపి జక్కుల ముత్తయ్య,జెడ్పిటిసి చేలుకల స్వర్ణలత అశోక్,మండల బిఆర్ఎస్ నాయకులు మదన్నా గెలుపుకోసం సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రలోబాలకు డబ్బు సంచులకు తలోగ్గేది లేదని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య,జెడ్పిటిసి చేల్కల స్వర్ణలత అశోక్ పేర్కొన్నారు. కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మీరది లను కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులతో మబ్యపేట్టి పార్టీ మార్చలనే నీచ పద్ధతి మార్చుకోవాలని హితువు పలికారు. ముత్తారం మండలంలో పార్టీ మారే నాయకులు లేకపోవడంతో అసత్యప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ వాల్లకు రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ నేత్తేట్ల మహేందర్, మేడగోని సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు బేద సంపత్, పప్పు చంద్రమౌళి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ నాంసాని సమ్మయ్య లతో తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి

- బిజెపి అభ్యర్థి ఆరేపల్లి మోహన్



శంకరపట్నం, నవంబర్ 05, (మనం న్యూస్): బిజెపితోనే దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని మానకొండూరు బిజెపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం ధర్మారం, చింతలపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులను బిజెపిలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఎంపిటీసీ, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

- మానకొండూర్ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్
- బిజెపిలో భారీ చేరికలు

తిమ్మాపూర్, నవంబర్ 05, (మనం న్యూస్): మార్పు కోసం బిజెపి-జనం కోసం అరెపల్లి మోహన్ అనే నినాదంతో ఇంటింటి ప్రచారం రసవత్తరంగా కొనసాగుతూ హోరెత్తడంతో గ్రామాలు కాషాయ మయమవుతున్నాయి. ఆదివారం మానకొండూర్ మండలంలోని లింగాపూర్, జగ్గయ్యపల్లి, శ్రీనివాసనగర్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా దీవెన యాత్రలో ఆరెపల్లి మోహన్ కు ప్రజలు, మహిళలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో దేశవ్యాప్తంగా పేద, సామాన్య ప్రజలు లబ్ధి పొందుతూ అభివృద్ధిని సాధిస్తున్నారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం వస్తే డబల్ ఇంజన్ సర్కారుతో దేశంతో పాటు రాష్ట్రంలో కూడా సమర్ధవంతమైన సురక్షిత పాలనతో అభివృద్ధి సాధించవచ్చునని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో బిజెపి మేనిఫెస్టో ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



**చేరికలతో దూకుడు పెంచిన బిజెపి**

మానకొండూరు గడ్డను కాషాయం అడ్డగా మారుస్తా మంటున్న బిజెపి శ్రేణులు. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌ల సమక్షంలో వివిధ పార్టీ లకు చెందిన సుమారు 150 యువకులు, నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరగా, వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్‌తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి చూపు చెన్నూరు వైపే

- పోటాపోటీగా ఎన్నికల ప్రచారం



మంచిర్యాల, నవంబర్ 05, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ గెలుపుకు బాటలు వేసే అవకాశం వివేక్ చేతిలోకి వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్, మంచిర్యాలతో పాటు తానూ పోటీ చేయబోతున్న చెన్నూర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వివేక్ ప్రచారం ముఖ్యం కాబోతున్నది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల్లో ఎన్నిక హడావుడి, ప్రచార జోరు మెల్ల మెల్లగా జోరు అందుకుంటోంది. నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలు కావడంతో ప్రచారం హీట్ ఎక్కింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా గమనిస్తే మంచి ర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంపై అందరి చూపు పడిందనే చెప్పాలి. ఇక్కడ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను ఓడించడానికి బలమైన యోధుడు ఎవరా అని ప్రజలు ఎదురుచూశారు. నిన్న, మొన్నటి వరకు కూడా జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు తమ తమ అభ్యర్థు లను ప్రకటించకపోవడంతో రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా చెన్నూరు వైపు ఎదురు చూశాయి, ఇంకా ఇంకా ఎదురు చూస్తున్నాయి. జాతీయ రాజకీయపార్టీగా వున్న కాంగ్రెస్ పార్టీ చెన్నూరు సీటు పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టుల మద్దతు కూడగట్టాలనే ఆలోచనలో చేసింది. కమ్యూనిస్టులు కూడా తమ అభ్యర్థిని రెడీగా ఉంచింది. అయితే పొత్తు వ్యవహారం కుదరటం ఆలస్యం అయింది.ఇక పొత్తు కుదిరి చెన్నూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తినే బరిలోకి దించింది. కొత్త గూడెం సీటును సి.పిఐకి ఇచ్చి, మరో సీటు ఎం.ఎల్.సి ద్వారా తీసుకోవడానికి సి.పిఐతో అంగీకారం కుదరటంతో కాంగ్రెస్ పార్టీ మార్గం సుగమం అయింది. సి.పిఐ పార్టీ ఓ ట్లు, ఈ పార్టీ అనుబంధ యూనియన్ సింగరే కాలరీస్ ఏ.ఐ. టి.యు.సి యూనియన్ ఓట్లు కూడా కాంగ్రెస్ పార్టీకే బదిలీ అవుతాయి. నియోజవర్గంలోని మందమర్రి, రామ క్రుష్ణ పూర్, ఇందారం కోన్ సింగరే కార్మికుల ఓట్లు రెండు పార్టీలకు చీలుతాయి. ఇన్ని రోజులు బారాసా కు ఎవరు తగిన పోటీలేక పోవడం తో సింగరే కార్మికుల ఓట్లు గంప గుత్తగా వాస్తవానికి పడేవి. కానీ మాజీ ఎంపి వివేక్ వెంకట స్వామిని కాంగ్రెస్ పార్టీ తమ గూటికి తిరిగి చేర్చుకుంది, దాంతో ఆ యనకు కార్మికు లతో ఉన్న అనుబంధంతో ఊర్లు చీలక త ప్పదు. వివేక్ చేరికతో చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్‌లో అనూ హ్యామైన పరి ణామాలు చోటు చేసుకొబోతున్నాయయని పరి శీలకులు భావి స్తున్నారు. పోటీ నువ్వా నేనా అనే రీతిలో బారాసా, కాంగ్రెస్ పార్టీల ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక పెద్దపల్లి పార్లమెం ట్ పరంగా చుసినా కోద్ద బెల్లం పల్లి మం చి ర్యాల, చెన్నూరు, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజ కవర్గాల్లో కార్మిక క్షేత్రంలో ట్రేడ్ యూనియ న్లో బలమైన క్యాడర్ వున్న కమ్యూ నిస్టుల పొత్తు వివేక్ వెంకటస్వామికి కలిసి వచ్చే అంశమే అని చెప్పవచ్చు. వివేక్‌కు రాష్ట్ర రాజకీ యాలను మలుపు తిప్పే నాయకునిగా గుర్తిం పు ఉండటంతో కాంగ్రెస్‌కు బలం పెరుగు తుంది. ఏది ఏమై నా వివేక్ వెంక టస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరడం, చెన్నూర్,తో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా గెలుపు బాటకు ముడిపడి ఉన్నాయని చెప్పకతప్పదు.

# బిఆర్ఎస్‌కు మరో షాక్

- హస్తం గూటికి చేరిన జమ్మికుంట ఎంపిపి మమత



జమ్మికుంట, నవంబర్ 05, (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆదివారం జమ్మికుంట ఎంపిపి దొడ్డి మమత బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరారు. శనివారం జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ బిజెపి పార్టీలో చేరగా ఆదివారం ఎంపీపీ దొడ్డి మమత కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ పార్టీకి వరుసగా ఎదురు దెబ్బలు తాకుతున్నాయి. కౌశిక్ రెడ్డికి బిఆర్ఎస్ టికెట్ ఇచ్చిన నాటి నుండి నేటి వరకు ఆయనతో ప్రచారంలో కలిసి తిరిగిన నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించిన నాయకులు హఠాత్తుగా బిఆర్ఎస్ పార్టీనీ వీడి వీరే పార్టీలలోకి మారడంలో ఆంతర్యం ఏమిటి అని రాజకీయ విశ్లేషకులు ప్రజలు చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఒంటెద్దు పోకడ వల్లే తను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జమ్మికుంట ఎంపీపీ దొడ్డే మమత అన్నారు. ఆదివారం జమ్మికుంట నుండి తమ అనుచర వర్గంతో కలిసి వెళ్లిన ఎంపీపీ మమత హుజరాబాద్ మండలం సింగాపూర్‌లో వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమెతోపాటు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## వివేక్ వెంకట స్వామిని ఘనంగా సన్మానించిన పద్మశాలీలు



బెల్లంపల్లి, నవంబర్ 05, (మనం న్యూస్): బెల్లంపల్లి పద్మశాలి భవన్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామిని పద్మశాలీ సొసైటీల నాయకులు, సభ్యులు ఘనంగా సన్మానించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మునిమంద రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సొసైటీ ప్రతినిధి కొలీపాక శ్రీనివాస్ పాల్గొని సన్మానం చేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మునిమండ రమేష్ ఆధ్వర్యంలో వంద మందికాంగ్రెస్‌పార్టిలో చేరారు.

## బిజెపిని గెలిపించాలి.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలి



మంచిర్యాల, నవంబర్ 05 (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గంలో బిజెపిని గెలిపించి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని బిజెపి అభ్యర్థి రఘునాథ్ వెరబెల్లి సతీమణి స్రవంతి ఓటర్లను కోరారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలోని గాంధీ నగర్‌లో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రఘునాథ్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

